హైలెవల్ బ్రిడ్జి నిధులు రద్దు కాంగ్రెస్ ఘనత

- వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నిమ్మపల్లిలో మూలవాగును పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, సెప్టెంబర్ 4: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మండలంలోని హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. మండలంలోని నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్ గ్రామాలకు ఆనుకొని ఉన్న మూలవాగు ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుతో ధ్వంసమైన రోడ్లతోపాటు లోలెవల్ బ్రిడ్జిలను నిర్మించాలన్నారు. బ్రిడ్జిలకు గత ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తే వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రద్దు పరిచారన్నారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రోడ్ల మరమ్మతుతోపాటు వంతెనలను నిర్మించాలని సూచించారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, నేతలు రాఘవరెడ్డి, గోగు ప్రతాపరెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రులపై దాడి నీచమైన చర్య

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 4 : వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీశ్‌రావు బృందంపై కాంగ్రెస్ గుండాల దాడి నీచమైన చర్య అని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో వరద బాధితులకు అండగా నిలిచేందుకు వెళ్లిన హరీశ్‌రావు బృందంపై జరిగిన దాడిని పిరికిపందల చర్యగా పేర్కొన్నారు. వరద బాధితులకు న్యాయం చేయాల్సిందిపోయి భరోసా కల్పించేందుకు వచ్చిన వారిపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే దాడులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన వారికి పారితోషికం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేశ్, సాయి, రోహిత్, తదితరులున్నారు.

బీఆర్ఎస్ నాయకులపై అప్రజాస్వామికం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

ముస్తాబాద్, సెప్టెంబర్ 4 : ఖమ్మం జిల్లా వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు అప్రజాస్వామికమని బీఆర్ఎస్ యూత్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో యూత్ నాయకులు బుధవారం ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరదలతో నష్టపోయిన బాధితులకు మనోధైర్యం కల్పించేదుకు వెళ్లిన మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అజయ్‌కుమార్ వాహనాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని, రాళ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల మండలా ధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, పార్టీ సీనియర్ నాయకులు కోడె శ్రీనివాస్ కంచం నర్సింలు, ఎండీ జహంగీర్ కేటీఆర్ సేన ముస్తాబాద్ మండలా ధ్యక్షుడు వంగూరి దిలీప్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వర్షానికి కూలిన ఇల్లు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 4: వర్షాలకు మంగళవారం రాత్రి తెలుగువానిపల్లికి చెందిన నాయిని నర్సయ్య ఇల్లు కుప్పకూలింది. సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకున్న పంచాయతీ సెక్రెటరీ అరుణకుమారి బుధవారం క్షేత్రస్థాయిలో ఇంటిని పరిశీలించారు. వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బాధితులు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 4: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌లో వర్షానికి శిథిలమైన గ్రామానికి చెందిన గొడిశెల తిరుపతి ఇంటిని బుధవారం తహసీల్దార్ జయంత్ కుమార్ పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక అందించి, నష్టపరిహారం అందేలా చూస్తామని పేర్కొన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ నేతలు జాలగం ప్రవీణ్, రాంలింగారెడ్డి, బైరినేని రాము, బాలసాని శ్రీనివాస్, ప్రశాంత్,మదుకర్, ఎల్లయ్య తదితరులున్నారు.

కాజ్‌వేపై కూలిన కల్వర్టు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 4: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పదిరలో చిట్టివాగు కాజ్‌వే కొట్టుకుపోగా బుధవారం కల్వర్టు సైతం కూలిపోయింది. కాజ్‌వే కొట్టుకుపోవడంతో హరిదాస్‌నగర్-ఆవునూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చిట్టివాగులో నిర్మించిన శ్మశాన వాటిక కమాన్, బర్నింగ్ ప్లాంట్, స్నానపుగదులు నీట మునిగాయి.

వరద ప్రభావిత ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 4: సిరిసిల్ల పట్టణంలో వరద బాధిత ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు కమిషనర్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త చెరువు నుంచి వస్తున్న నీరు నిల్వ లేకుండా వేగంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శానిటేషన్ చేయిస్తునామన్నారు. ఖాళీ స్థలాల్లో చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిన చోట సంబంధిత యజమానులకు నోటీసులు ఇచ్చామన్నారు. ఆయన వెంట టౌన్, ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 4: వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లికి చెందిన లాల నర్సయ్య మృతిచెందగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దేవయ్య, బీఆర్ఎస్ నాయకులు నీలం శేఖర్, బొజ్జ కనుకయ్య, ఆకుల రాజు, లాల శంకర్, మహేశ్ తదితరులు ఉన్నారు.

జక్కుల చెరువు నీటి విడుదల

తూము నుంచి నీటిని విడుదల చేస్తున్న రైతులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 4: బొప్పాపూర్-గొల్లపల్లి రైతులు జక్కుల చెరువులోకి బుధవారం నీటిని విడుదల చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్‌లోని సింగసముద్రం చెరువు పూర్తిస్థాయిలో నిండింది. కాగా చెరువుకు వెళ్లే కాలువకు మట్టి అడ్డంగా ఉండడంతో 'జక్కుల చెరువు నిండేదెట్లా' పేరిట ప్రచురితమైన నమస్తే తెలంగాణ కథనానికి అధికారులు స్పందించి మట్టిని తీ యించారు. దీంతో బుధవారం జక్కుల చెరువుకు రైతులు నీటిని విడుదల చేయగా ఇరు గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉరిశాలగా సిరిసిల్ల

- నేతన్నలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది
- ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్

సమావేశంలో మాట్లాడుతున్న ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సిరిసిల్ల ఉరిశాలగా మారే ప్రమాదం ఏర్పడిందని ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బతుకమ్మ చీరలు, వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్డర్లు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించకపోవడంతో నేతన్నలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ కక్షతో ఆలోచన చేయవద్దన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మార్ నేతన్నలకు అండగా నిలువాలన్నారు. యజమానుల ద్వంద్వ వైఖరి సైతం వస్త్ర పరిశ్రమ పతనానికి కారణమని చెప్పారు. విద్యుత్ సమస్య వస్త్ర పరిశ్రమకు మోయలేని భారంగా మారిందన్నారు. ప్రధాన కార్యదర్శి చేరాల అశోక్ మాట్లాడుతూ, ఎనిమిది నెలలుగా సిరిసిల్లలో ఆసాములు, కార్మికులకు ఎలాంటి ఉపాధి లేదన్నారు. నేతన్న గర్జన పేరుతో పెద్ద ఎత్తున నిరసన తెలిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, ఆ సమయంలో తమ వద్దకు వచ్చిన నేతలు భారీ స్టేట్‌మెంట్‌లో ఇచ్చారన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన సందర్భంలో విద్యుత్ సబ్సిడీ ఇస్తామని చెప్పారని, కాగా సెస్ సంస్థ మాత్రం ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో మండల రాజు, ఆడెపు సాగర్, దూడం శ్రీనివాస్, వేములు రాజనర్సు, బొల్లి ఆనందం, సత్యనారాయణ రెడ్డి, చందా రాజమౌళి, స్వర్గం సాగర్, చిమ్మని రమేశ్, జిందం రమేశ్, జిందం కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధికి దోహదం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్స్ ప్రారంభం,హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్‌లో క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 4 : ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధికి దోహదపడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా సుజాత-లక్ష్మి కలిసి మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, డీఆర్డీవో శేషాద్రితో కలిసి ప్రారంభించారు. అనంతరం క్యాంటీన్లో టీ, ఆహారపదార్థాలు కొనుగోలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇక్కడ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీవో శ్రీనివాస్, డీపీఎంలు సుధారాణి పద్మయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి రజిత ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

చందుర్తి, సెప్టెంబర్ 4: గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని జోగాపూర్, మర్రిగడ్డ గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించారు. ఇక్కడ డీఆర్డీవో శేషాద్రి, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్, డీపీఎంలు సుధారాణి, పద్మయ్య, ఏపీఎం రజిత, సీసీలు వనజ, శ్రీనివాస్, రామచంద్రం, శ్రీకాంత్, శశి కుమార్, వీవో వోబీలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులున్నారు. అలాగే, చందుర్తి మండలం జోగాపూర్ ప్రాథమిక పాఠశాలను విప్ సందర్శించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

బాధితురాలికి సాయం

భారీ వర్షాలకు మండలంలోని మర్రిగడ్డ గ్రామానికి చెందిన నేరెళ్ల సరోజ, మ ల్యాల రాజేశం ఇల్లు కూలిపోగా బాధిత కుటుంబాలను ఈనెల 2న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. మండల పర్యటనలో భాగంగా బుధవారం మర్రిగడ్డకు రాగా, తక్షణ సాయం కింద రూ.50 వేల చెక్కు అందజేశారు. ఇక్కడ చింతపంటి రామస్వామి, దూది శ్రీనివాస్ రెడ్డి, నేతికుంట జలపతి,ఎడమల ఆదిత్య రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలకృష్ణ రెడ్డి, మధులు ఉన్నారు.

నిత్యాన్నదానానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

వేములవాడ/వేములవాడ టౌన్, సెప్టెంబర్ 4: వేములవాడ రాజన్న ఆలయ సన్నిధిలో నిత్యాన్నదాన సత్రం భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం రాజన్న ఆలయ పార్కింగ్ స్థలం వద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈవో వినోద్ రెడ్డితో కలిసి పరిశీలించారు. రోజుకు 15,000 మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించి శనివారంలోగా అందజేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇక్కడ ఈవో వినోద్ రెడ్డి, ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఎడ్ల శివ సాయి, నాయకులు స్వామి తదితరులున్నారు.

కరెంట్‌షాక్‌తో 13గొర్రెలు మృతి

- రూ.లక్షా50వేల వరకు నష్టం
- ఆదుకోవాలని బాధిత కటుంబ సభ్యుల వేడుకోలు

మృతిచెందిన గొర్రెలను చూపిస్తూ విలపిస్తున్న మల్లేశ్‌యాదవ్

ముస్తాబాద్, సెప్టెంబర్ 4: ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో షెడ్డులో ఇనుప జాలీకి విద్యుత్ తీగలు తగిలి 13గొర్రెలు మృత్యువాత పడిన ఘటన ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. ఆవునూర్ గ్రామానికి చెందిన బత్తుల మల్లేశ్‌యాదవ్ రోజువారీ మాదిరిగా తనకున్న గొర్రెలను మేతకు తీసుకెళ్లి మంగళవారం సాయంత్రం వేళలో ఇంటి వెనకాల ఉన్న షెడ్డులో తోలాడు. రాత్రివేళలో ఉరుములు, మెరుపులతోపాటు ఈదురుగాలులు వీయడంతో మల్లేశ్‌యాదవ్ ఇంట్లో పడుకున్నాడు. ఈ క్రమంలో షెడ్డు పైనుంచి మల్లేశ్‌యాదవ్ ఇంట్లోకి వచ్చే విద్యుత్ వైరు షార్ట్‌సర్క్యూట్ అయి షెడ్డుపై ఉన్న ఇనుప రేకులతోపాటు జాలీకి తగిలింది. దీంతో 13 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.లక్షా50వేల నష్టంవాటిల్లిందని బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కాగా, మల్లేశ్‌యాదవ్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యం బారినపడింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఘటనాస్థలాన్ని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పరిశీలించారు. ఈ విషయాన్ని పాలక వర్గం దృష్టికి తీసుకెళ్లి మల్లేశ్‌యాదవ్‌కు పరిహారం అందేలా చూస్తానని ఆయన భరోసానిచ్చారు.

నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

కలెక్టరేట్/సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 4 : టెక్స్‌టైల్ పార్కులో గల సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొని వారి సమస్యలను కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేయడం జరుగుతుందని తెలిపారు. హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, రాజేశ్, మల్లయ్య, శివలింగం, బొల్లి దేవయ్య, పుప్పాల దుర్గయ్య, నక్క రాములు పాల్గొన్నారు.

గురుకులాలపై చిన్నచూపు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 4: గురుకులాలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని బీఆర్ఎస్‌వీ నాయకుడు కొర్రి అనిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరం మధ్యలో ఉండగానే 6వేల మంది గెస్ట్, పార్ట్‌టైం ఉద్యోగులను తొలగించి ఇటు నిరుద్యోగులు అటు విద్యార్థులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇక్కడ అందె సురేశ్, నాగరాజు, దినేశ్, తిరుపతి, జుబేర్ తదితరులున్నారు.

ఆలయ ఉద్యోగుల పదోన్నతులపై కసరత్తు

వేములవాడ, సెప్టెంబర్ 4: దేవాదాయశాఖ ఆదేశాల మేరకు ఇటీవల రాజన్న ఆలయంలో పలువురు ఉద్యోగులు బదిలీకాగా, మరికొందరు ఉద్యోగ విరమణ పొందారు. ఈ క్రమంలో పరిపాలనా సౌలభ్యం కోసం ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రీజినల్ జాయింట్ కమిషనర్‌స్థాయి అధికారి రాజన్న ఆలయానికి కార్యనిర్వహణ అధికారిగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాల్సి ఉన్నది. అయితే కొన్నేండ్లుగా డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారికి పూర్తి బాధ్యతలు ఇస్తూ.. ఆలయ పరిపాలనను రాష్ట్ర అధికారులు నెట్టుకొస్తున్నారు. ఖాళీగా ఉన్న డిప్యూటీ ఈవో పోస్టును భర్తీ చేస్తే పరిపాలన సౌలభ్యంగా ఉంటుందని ఉద్యోగులు భావిస్తున్నారు.

పర్యవేక్షకులు, జూనియర్ అసిస్టెంట్ల కొరత

ఆలయ పరిపాలనలో కీలకంగా వ్యవహరించే పర్యవేక్షకులు, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగుల కొరత పరిపాలన విభాగాన్ని వెంటాడుతున్నది. క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం 14మంది పర్యవేక్షకులు, జూనియర్ అసిస్టెంట్లు 33మంది ఉండాల్సి ఉంది. ప్రస్తుతం రాజశేఖర్, అల్లి శంకర్ ఉద్యోగ విరమణ పొందగా, రాజన్‌బాబు యాదగిరిగుట్టకు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో పర్యవేక్షకుల సంఖ్య 11కు చేరింది. ఈ విభాగంలో పదోన్నతులు కల్పించి పరిపాలన వేగవంతం చేయాల్సి ఉన్నది. జూనియర్ అసిస్టెంట్లు క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం 33మంది ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 23మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. రికార్డ్ అసిస్టెంట్లు పదోన్నతుల కోసం ఇప్పటికే సీనియార్టీ జాబితాను సిద్ధం చేయగా పదోన్నతులు కల్పించాల్సి ఉన్నది. సీనియార్టీ ప్రకారం, శాఖపరమైన పరీక్షలు ఉత్తీర్ణులైన ఆరుగురికి మాత్రమే పదోన్నతి కలిగే అవకాశం ఉందని ఆలయ ఉద్యోగవర్గాలు తెలిపాయి. క్యాడర్ స్ట్రెంత్‌లో ఎలక్ట్రికల్ ఈఈ, ఏఈతోపాటు మరో 13ఉద్యోగాలు ఖాళీలుగా ఉన్నాయి. వీటితోపాటు నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలు కూడా 47వరకు ఉన్నాయి. దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఉద్యోగుల భర్తీలపై దృష్టిసారిస్తే మరింత సౌకర్యవంతమైన సేవలందించే అవకాశం ఉంటుందని భక్తులకు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు శంకర్‌కు అభినందన

పాకాల శంకర్‌గౌడ్ ను సన్మానిస్తున్న సంఘల బాధ్యులు

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 4: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ బాలుర పాఠశాల సైన్స్ టీచర్ పాకాల శంకర్‌గౌడ్ ఎంపికవడంపై డీఈవో రమేశ్‌కుమార్ అభినందించారు. విద్యార్థులకు బోధనతో పాటుగా సైన్స్, సామాజిక అంశాలపై పట్టుసాధించేలా విశేష కృషి చేసిన ఉపాధ్యాయుడు శంకర్‌గౌడ్ రాష్ట్రస్థాయిలో అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు.. ఈ సందర్భంగా శంకర్‌ను విన్నర్స్ పబ్లికేషన్ డైరెక్టర్ ప్రసన్న హరికృష్ణ శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. జిల్లాలోని తోటి ఉపాధ్యాయులు, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇక్కడ , ఎస్జీవో మానుక సత్యనారాయణ, వెంకట్, సంఘాలు నేతలున్నారు.

ట్రస్టులు సామాజిక సేవలో పాల్గొనాలి

బోయినపల్లి, సెప్టెంబర్ 4 : ట్రస్టులు సామాజిక సేవలో పాల్గొనాలని ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ అన్నారు. బుధవారం మల్కాపూర్ పాఠశాలలో కొదురుపాక డీసీఎం కంటి దవాఖాన వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొదురుపాక డీసీఎం కంటి దవాఖాన గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేసి ఉచితంగానే కంటి ఆపరేషన్లు చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ డీసీఎం వ్యవస్థాపకురాలు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రీతా బహదూర్‌షా, డీసీఎం కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ అనూషరెడ్డి, హెచ్ఎం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ కోరెం నరేశ్, బీఆర్ఎస్ నాయకులు అమిరిశెట్టి భూంరెడ్డి పాల్గొన్నారు.

సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి

ఉపాధ్యాయుడు వెంకటయ్య సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వేములవాడ, సెప్టెంబర్ 4: వృత్తిలో భాగంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయుడు జనపాల వెంకటయ్య ఉద్యోగ విరమణ చేయగా సన్మాన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయులు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. అనంతరం వెంకటయ్య దంపతులను సన్మానించారు. ఇక్కడ వేములవాడ విద్యాధికారి బన్నాజీ, ఉపాధ్యాయులు చిప్పయాదగిరి, హరికృష్ణ, కృష్ణ, జయంత్ శర్మ, సత్యనారాయణ, రవీందర్‌రావు, సరిత, మాధవి, రాధిక, సరళ, అరుధంతి, సవిత, సుష్మ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి టీడీఎఫ్ చేయూత



మల్లేశంకు నగదు అందజేస్తున్న టీడీఎఫ్ సభ్యులు

ముస్తాబాద్, సెప్టెంబర్ 4 : తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) సంస్థ నిర్వాహకులు చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య పేర్కొన్నారు. మండలంలోని ఆవునూర్‌లో బత్తుల మల్లేశం యాదవ్ చెందిన 13 గొర్రెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, టీడీఎఫ్ సంస్థ సభ్యులు తక్షణ సాయంగా రూ.10వేలను అందించ